338)లలిత

ప॥ అంతరాత్మ హరిగల డంతే చాలు । యెంత కెంత చింతించ నేలా వెరవ॥

చ॥ వెనక జన్మపుగతి వివరించి నేనెరగ । అనుగుమీదటిజన్మ మది యెఱగ ।
ననిచి యీాజన్మము నానాట దెలిసేము । యెనసి యీాభవములకేలా వెఱవ ॥

చ॥ నిన్నటిదినముకత నిమిషమై తోచీను । కన్నుల రేపటిచేత కానగరాదు ।
పన్ని నేటిదినము మున్ను నోచినట్లే । యెన్నగ నెందుకునైనా నేలా వెఱవ ॥

చ॥ పరము నిహము నే బైకొన నాయిచ్చ గాదు । హరి శ్రీవేంకటపతి యఖిలకర్త ।
శరణంటి నాతనికి స్వతంత్ర మతనిది । యిరవైతి నింకా నాకేలా వెఱవ ॥